క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి టీంకు ఎంపిక

అర్వపల్లి : రాష్ట్రస్థాయి వాలీబాల్ టీంకు తిమ్మాపురం విద్యార్థినులు ఎంపికయ్యారు. జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన దోమల రేష్మ, వేములకొండ సుప్రియలు శనివారం ఉమ్మడి నల్లగొండ స్థాయి పోటీల్లో పాల్గొని కప్‌ను సాధించారు. దీంతో వారు రాష్ట్ర స్థాయి టీంకు ఎంపికైనట్లు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు లొడంగి సైదులు తెలిపారు. త్వరలో జరగనున్న వాలీబాల్ పోటీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా తరపున వీరు ఆడనున్నారని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినులను అభినందించింది.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



మాట్లాడుతున్న నాయకులు

దురాజ్‌పల్లి : ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్య అని, ప్రవళిక కేసును సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. చనిపోయిన విద్యార్థినిపై అభాండాలు వేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, మండడి శ్రీధర్, నాయకులు దుదిపాల ప్రవీణ్, ప్రజిత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నూతనకల్ : మండలపరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన తండు సోమయ్య ఇటీవల మృతి చెందారు. దీంతో మృతుడి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకులు ఆదివారం పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. సర్పంచ్ చూడి లింగారెడ్డి 50కేజీల బియ్యం, బీఆర్ఎస్ మండల నాయకుడు పన్నాల సైదిరెడ్డి రూ. 5వేలు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాడూరి సైదులు 25కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కో ఆర్డినేటర్ జటంగి వెంకన్న, పల్స శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీతపై ప్రచారం



ప్రచారం చేస్తున్న కమిటీ సభ్యులు

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని ఏపూరులో త్రైతసిద్ధాంతం – ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక గుండెపూడి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుమార్, ఉమేష్, అంజి, గణేష్, రామ్మూర్తి, మల్సూర్, మమత, శైలజ, స్వాతి, ఉష, హేమలత, అనిత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం



మాట్లాడుతున్న రాజీవ్‌చంద్రశేఖర్

తుంగతుర్తి: రాష్ట్రంలో తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమని కేంద్ర ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గస్థాయి బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఏ ఒక్క వర్గం ప్రజలు సంతోషంగా లేరన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన నడుస్తుందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసి నియోజకవర్గంలో కాషాయ జెండాను ఎగరవేయాలన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, అసెంబ్లీ కన్వీనర్ కాప రవికుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, జిల్లా ఉపాధ్యక్షురాలు పేరాల పూలమ్మ, వివిధ మండలాల అధ్యక్షులు గాజుల మహేందర్, శంకర్, సాగర్, రమేష్, చిరంజీవి, సంజీవరెడ్డి, వెంకట్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

మునగాల : తాడువాయికి చెందిన ఎలగందుల రాఘవయ్య బీఆర్ఎస్ నుంచి ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సమక్షంలో కోదాడలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు వేనేపల్లి వీరబాబు, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దుర్గామాత ఉత్సవాలు ప్రారంభం



భానుపురి : 41వ వార్డులో అమ్మవారికి పూజలు చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు



భానుపురి : 34వ వార్డులో..



తిరుమలగిరిలో..



అర్వపల్లి : బొల్లంపల్లిలో..



అర్వపల్లి : తిమ్మాపురంలో..



నాగారం : మాచిరెడ్డిపల్లిలో..

భానుపురి : సూర్యాపేట పట్టణ వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రులు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వాడవాడలా కనకదుర్గ అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. 41వ వార్డు చైతన్యయూత్ ఆధ్వర్యంలో సద్దల చెరువు సమీపంలో అతిపెద్ద కనకదుర్గ అమ్మవారి విగ్రహాన్ని నెలకొల్పారు. ఈ విగ్రహం వద్ద జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బండారు రాజా, బైరు వెంకన్నగౌడ్, సయ్యద్‌సలీం, అయూబ్ ఖాన్‌లు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ది బాలకృష్ణ, రమావత్ కిషన్, దాసరి సంతోష్, తోట వెంకన్న, బూర సతీష్, ధరావత్ నాగరాజు, నోముల నాగయ్య, ఎస్.అఖిల్, సాయిరాం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

34వ వార్డులో..

పట్టణంలోని 34వ వార్డులో మాజీ కౌన్సిలర్ రంగినేని లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో కనకదుర్గ విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యుడు ఊర రాంమూర్తియాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్, గోపారపు రాజు, బొల్లం సురేష్, రవి తదితరులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

తిరుమలగిరి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ జిల్లా అసోషియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య, పీఏసీఎస్ చైర్మన్ పి.చంద్రశేఖర్, కౌన్సిలర్లు బత్తుల శ్రీనివాస్, ఎల్సోజు నరేష్, గిలకత్తుల ప్రియలత రాములుగౌడ్, క్రిష్ణారెడ్డి, రాపాక సోమేష్, సుధాకర్, సామ ఆంజనేయులు, వై దీన్‌దయాళ్, శ్రీనివాస్, వీరప్రసాద్, వీరేష్, ఉపేందర్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం మండల పరిధిలోని అర్వపల్లి, తిమ్మాపురం, బొల్లంపల్లి, కాసర్లపహాడ్, జాజిరెడ్డిగూడెం, కొమ్మాల తదితర గ్రామాల్లో దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో నిమ్మల శేఖర్–అండాలు, బొరోజు రమణ, వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు, నిర్వాహకులు, మాలధారులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం దేవీ నవరాత్రోత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాయం సంజీవ్‌రెడ్డి, వల్లపుదాసు విజయ్, ఆనంద్, రవీందర్, జటంగి నాగరాజు యాదవ్, జటంగి సైదులు యాదవ్, జటంగి జాని యాదవ్, జటంగి శ్రీధర్ యాదవ్, కొమ్ము సైదులు యాదవ్, కొమ్ము సాదయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం దుర్గామాతలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నూతనకల్ : నూతనకల్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మద్దిరాల : మండల పరిధిలోని గ్రామాల్లో కనకదుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కుక్కడంలో ఆదర్శయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బొమ్మెర ఉపేందర్, శిలివేరు బాలకృష్ణ, వల్లపు రమేష్, పులుగుజ్జ సుధాకర్, బొమ్మెర రాంమూర్తి, కాశీం, లింగయ్య, చిరంజీవి, బొమ్మెర యాకయ్య, అర్చకులు ప్రసాద్ శర్మ పాల్గొన్నారు.

నాగారం : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని పసునూర్, పస్తాల, ఫణిగిరి, నాగారం, నాగారంబంగ్లా, వర్ధమానుకోట, మాచిరెడ్డిపల్లి, ఈటూరు, డి.కొత్తపల్లి తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన కనకదుర్గ విగ్రహాల వద్ద భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పెన్‌పహాడ్ : అనంతారంలో..



చివ్వెంల : తిమ్మాపురంలో..



నూతనకల్‌లో..

సూర్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు



సూర్యక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషా పద్మిని ఛాయసమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. ఆ తర్వాత యజ్ఞశాలలో మహాసౌరహోమం నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నప్రసాద సత్రంలోని ఆదిత్య సేవాకేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి, కర్నాటి నాగేశ్వర్‌రావు, కక్కిరేణి చంద్రశేఖర్, గుండా ప్రభాకర్, బీరవోలు ఇంద్రారెడ్డి, అర్చకులు మిర్యాల రామశర్మ, వేణుగోపాలశర్మ, భక్తులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కోసమే 6 గ్యారంటీ పథకాలు



కొమ్మాలలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న యోగానందచారి

అర్వపల్లి : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదల సంక్షేమం కోసం 6 గ్యారంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తుందని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి చెప్పారు. మండల పరిధిలోని కొమ్మాలలో ఎస్సీకాలనీకి చెందిన పలు కుటుంబాలు ఆదివారం కాంగ్రెస్‌లో చేరాయి. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సూరారపు వెంకటాద్రి, సుదర్శన్, గోల్కొండ విజయ్, సూరారపు గోపాల్–లక్ష్మమ్మ, పెద్ద వెంకటయ్య–ఉపేంద్ర, పాల్వాయి మధు, పెద్ద లాలు, లింగమ్మతో పాటు పలు కుటుంబాల వారు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మోరపాక సత్యం, మండడి పూర్ణచంద్రారెడ్డి, బాషపోలు శ్రీనివాస్, కుంటిగొర్ల శ్రీనివాస్, భన్వరి ఉపేందర్, బొరోజు ఉపేందర్, ఆర్. సుధాకర్‌రెడ్డి, సూరారపు సైదులు, గోపాల్, ఎం.శ్రీను, ఎస్. సతీష్, వెంకటేష్, పాపమ్మ, పార్వతమ్మ, జ్యోతి, అమృత, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

చెస్‌తో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుంది



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కృపాకర్

సూర్యాపేటటౌన్ : చెస్‌తో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుందని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ అన్నారు. జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని కిరాణా మర్చంట్ అసోసియేషన్ భవన్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. అనంతరం విజేతలకు నగదు బహుమతితో పాటు షీల్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి, ఫణి, కవిత పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

నాగారం : సూర్యాపేటలో ఈ నెల 17, 18 తేదీల్లో జరిగే సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కడియం కుమార్ కోరారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, బండారి రమేష్, పోతినేని సుదర్శన్ తదితరులు హాజరవుతారని ఆయన తెలిపారు. ప్రజా సంఘాల సభ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆయనతో పాటు గుడపూరి వెంకటేశ్వర్లు, కండె భిక్షం, నిర్మల మారయ్య, యాదమ్మ, పద్మ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల సంబురాలు



సూర్యాపేటలో సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట : అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ తరపున సీఎం కేసీఆర్ మేనిఫెస్టో విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేటలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులుగౌడ్, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా ఆదివారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్, షకీల్‌పాషా, రవీందర్, సందీప్, త్రిశూల్, నాని, బాబు, మధు, సుమన్, ఖాసీం, సోమన్న, విఘ్నేష్, నరేష్, సునీల్ పాల్గొన్నారు.

మద్దిరాల : బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించడం పట్ల రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, జిల్లా నాయకులు గుడ్ల వెంకన్న, కన్న వీరన్నగౌడ్, కోడి శ్రీనివాస్ యాదవ్, సూరినేని నర్సింహారావు, తీగల వెంకన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాలకు న్యాయం చేసేలా ఉందని హర్షం వ్యక్తం చేస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం అర్వపల్లిలో బాణసంచాలు కాల్చి మిఠాయిలు పంచారు. అలాగే ర్యాలీ జరిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మండల గ్రంథాలయ అధ్యక్షుడు పందిరి యుగంధర్, దేవస్థాన చైర్మన్ సీహెచ్. విద్యాసాగర్, బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీనివాస్, జిల్లా నాయకుడు బొడ్డు రామలింగయ్యయాదవ్, కడారి నరేష్, దావుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తి : బీఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టో పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, సీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, రమేష్, శ్రీనివాస్, వెంకటనారాయణ, వెంకన్న, యాదగిరి, రవికుమార్, మధుసూదన్, గిరి తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : సీఎం కేసీఆర్ విడుదల చేసిన బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో ప్రజారంజకంగా ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో బాణసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, మామిడి అంజయ్య, అనిరెడ్డి వెంకట్‌రెడ్డి, తూముల ఇంద్రసేనారావు, మిర్యాల వెంకటేశ్వర్లు, మురహరిరెడ్డి, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : అసెంబ్లీ ఎన్నికలకు సీఎం కేసీఆర్ మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా మండల పరిధిలోని నెమ్మికల్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూడి నర్సింహారావు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్‌రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తూడి నర్సింహారావు, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, మర్ల చంద్రారెడ్డి, ముద్దం కృష్ణారెడ్డి, బెల్లంకొండ యాదగిరి, సర్పంచ్ గంపల దావీదు, ఎంపీటీసీలు ఎడవెల్లి ముత్తయ్య, మిర్యాల వెంకట్‌రెడ్డి, నాయకులు తంగెళ్ల మధుసూదన్ రెడ్డి, క్రాంతి నాయక్, గంపల సుందర్, వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : బీఆర్ఎస్ మేనిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. అదే విధంగా సూర్యాపేట–ఖమ్మం రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, గుర్రం సత్యనారాయణ రెడ్డి, గొడ్డెటి సైదులు, భానోతు నాగు నాయక్, ధరావతు బాబు నాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

భానుపురి : సూర్యాపేట పట్టణ కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఆ సంఘ కార్యాలయంలో ఎన్నుకున్నారు. మొత్తం 692 మంది సభ్యులకు 484 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలో కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా 138 ఓట్ల మెజార్టీతో బైరోజు లింగాచారి, ప్రధాన కార్యదర్శిగా 70 ఓట్ల మెజార్టీతో కట్టోజు గోపిలు గెలుపొందారు. అలాగే ఉపాధ్యక్షులుగా పర్వతం భూషణంచారి, సహాయ కార్యదర్శిగా బహురోజు ఉపేందర్ చారి ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని భానుపురి భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్ శాలువా, పూలమాలలతో సన్మానించి అభినందించారు. ఎన్నికల అధికారులుగా పోతుగంటి వీరాచారి, చిలకమర్రి గోవిందా చారి, మామిళ్లపల్లి భరతాచారి, మారోజు శ్రీనివాసచారిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మగాని వెంకన్న, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు కూరెళ్ల మనోహరా చారి, జనగాం వీరాచారి, శ్యాం, కేశవరపు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

- అక్రమార్కులకు వరంగా మారిన బిక్కేరు వాగు
- రాత్రి, పగలు తేడా లేకుండా అక్రమంగా ఇసుక తరలింపు
- లైసెన్సులేని డ్రైవర్లు.. నంబర్లు లేని వాహనాలు



నంబర్ ప్లేట్ లేకుండా వెళ్తున్న ఇసుక ట్రాక్టర్



సీఎం ఆఫీస్‌లో ఫిర్యాదు చేసిన దరఖాస్తు

తిరుమలగిరి : పిల్లి గుడ్డిదయితే ఎలుక ఎదురుగా వెళ్లినట్లు తిరుమలగిరి మండలంలో పగలు, రాత్రి తేడా లేకుండా సీసీ కెమెరాల సాక్షిగా ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. మండల పరిధిలోని తాటిపాముల, నందాపురం, అనంతారం గ్రామ శివారుల్లోని బిక్కేరు వాగు నుంచి అక్రమార్కులు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. రోజూ ఎక్కువ ట్రిప్పులు తరలించాలని పోటీ పడుతూ మరీ అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. పైగా అనుభవం లేని ట్రాక్టర్ల డ్రైవర్లు రోడ్లపై ఇష్టారీతిన వెళ్తుండడంతో ప్రతిరోజు ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా ఇసుక రవాణా మాత్రం ఆగడం లేదు. కొందరు డ్రైవర్లకు కనీసం లైసెన్స్ కూడా ఉండడంలేదు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

తరచు ప్రమాదాలు..

తిరుమలగిరి మండలంలో ఇసుక ట్రాక్టర్ల ద్వారా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య మూడుకు చేరింది. అనంతారం గ్రామానికి చెందిన గొడిశాల కొమురెల్లి వెలిశాల వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందారు. తిరుమలగిరికి చెందిన శ్యామ్ వేగంగా వెళ్తున్న ట్రాక్టర్‌పై నుంచి పడి చనిపోయాడు. గత వారంలో తాటిపాముల గ్రామానికి ఇసుక తీసుకెళ్తున్న కుమార్ ట్రాక్టర్‌పై నుంచి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. తాటిపాములలో బిక్కేరు వాగు నుంచి ప్రతి రోజూ వందకు పైగా ట్రాక్టర్లలో ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాలతో పాటు జనగామ జిల్లా పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, పెద్ద వంగర మండలాలకు సైతం ఇసుకను తరలిస్తున్నారు. గత కొద్ది రోజులుగా ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పోలీసులు వాహనాలను చెక్ చేస్తున్నారు. కానీ ఇసుక ట్రాక్టర్లను మాత్రం చెక్ చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. గత కొద్ది రోజుల క్రితం స్థానిక తెలంగాణ చౌరస్తాలో ఇసుక ట్రాక్టర్ అదుపు తప్పి పూల బండ్లు, ఇతర వాహనాలను ఢీ కొట్టింది.

సీఎం ఆఫీస్‌లో ఫిర్యాదు..

ఇసుకను అక్రమంగా తరలిస్తుండడంతో భూగర్భ జలాలు తగ్గుతాయని తాటిపాముల గ్రామానికి చెందిన పలువురు రైతులు గతంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అలాగే రెవెన్యూ, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుండడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. చేసేదేమీ లేక చివరకు రైతులంతా కలిసి ఈ నెల 13వ తేదీన హైదరాబాద్‌లోని సీఎంఓ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని ఇసుక అక్రమ రవాణా నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని, నంబర్ ప్లేట్ లేకుండా, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా ట్రాక్టర్లు నడుపుతున్న వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సత్ఫలితాలనిస్తున్న హరితహారం



అనంతారంలో రహదారి వెంబడి పెరిగిన చెట్లు



పొట్లపహాడ్ ప్రధాన రహదారికి ఇరువైపులా..

పెన్‌పహాడ్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం సత్ఫలితాలనిస్తోంది. నాటిన మొక్కలు సంరక్షణకు అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడంతో ఏపుగా పెరిగాయి. రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలు పెరిగి ప్రస్తుతం పెద్ద వృక్షాలుగా మారాయి. దీంతో రహదారుల వెంబడి పచ్చదనంతో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడింది. హరితహారంలో భాగంగా ప్రతి ఏటా గ్రామ పంచాయతీ పరిధిలో 400 నుంచి 500 వరకు మొక్కలు నాటారు. మొక్కలకు ట్రీగార్డులు ఏర్పాటు, ట్యాంకర్ల ద్వారా నీటిని పట్టడం, చనిపోయిన మొక్కల స్థానంలో మళ్లీ కొత్త మొక్కలు నాటి జాగ్రత్తగా కాపాడారు.

ఆకట్టుకుంటున్న పచ్చదనం..

ఆర్అండ్‌బీ ప్రధాన రహదారితో పాటు పంచాయతీ పరిధిలో ఉన్న రహదారులకు ఇరువైపులా అధిక సంఖ్యలో మొక్కలు నాటారు. పెన్‌పహాడ్ మండలం పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల్లో, మారుమూల ప్రాంతాల్లోనూ మొక్కలు నాటారు. రహదారుల వెంబడి మొక్కలు పెద్ద పెద్ద వృక్షాలుగా మారడంతో వాహనదారులకు పచ్చదనంతోపాటు నీడను పంచుతున్నాయి.

అందరి సహకారంతోనే..

అందరి సహకారంతోనే మొక్కలు బతికాయి. అవి ఇప్పుడు చెట్లుగా మారి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడింది. రహదారుల వెంట పచ్చని ప్రకృతి కనువిందు చేస్తోంది. దారి పొడవునా పచ్చదనం పరుచుకుంది. వివిధ గ్రామాల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సహకారం మరవలేనిది.

– బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్, అనంతారం

మరింత పచ్చదనానికి కృషి

పంచాయతీ పరిధిలో మరిన్ని మొక్కలు నాటేందుకు చర్యలు చేపడతాం. పలు విడతల్లో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటించాం. భవిష్యత్‌లో మరిన్ని మొక్కలు నాటి సంరక్షణకు పాటుపడతాం. ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ముందుకెళ్తాం.

– బాణాల శ్రీనివాస్, ఎంపీడీఓ

ప్రవళికది ప్రభుత్వ హత్యే

నడిగూడెం : ప్రవళికది ఆత్మహత్య కాదని, ప్రభుత్వ హత్యేనని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిశోర్ ఆరోపించారు. ఈ సందర్భంగా నడిగూడెం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ఆదివారం టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఇటీవల వరుసగా పోటీ పరీక్షలు రద్దు కావడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ప్రవళిక ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రవళిక కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు కేశగాని భద్రయ్య, కార్యదర్శి జమ్మి యల్లయ్య, నాయకులు నోసిన అంజి, కాసాని రాంబాబు, చైతన్య, గోలి శ్రీకాంత్, తిరుమలేష్, వెంకీ, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

కోదాడ : రాష్ట్రంలో నిజమైన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 22వ వార్డు బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ మధు ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పద్మావతి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడారు. పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని, వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో వంగవేటి రామారావు, లక్ష్మీనారాయణరెడ్డి, పారా సీతయ్య, పాలూరి సత్యనారాయణ, వంటిపులి వెంకటేష్, తోట శ్రీను, బాజాన్, షమ్మి, చింతలపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.